18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 12 మార్చి 2025 పేజీలు : 9

# వైకల్య గుర్తింపు కార్డుకు యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 11)ః ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము కలెక్టరేట్‌లో విసి హాలు నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగతా 2లో

# మోడల్ స్కూల్ విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి

- బోర్‌వెల్ డ్రిల్ కోసం రూ. 3 లక్షలు మంజూరు చేసిన కలెక్టర్
- వెంటనే ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 11) : జిల్లా పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూరు గ్రామంలోని మోడల్ స్కూల్లో త్రాగు నీరుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ వెంటనే (బుధవారం)బోర్ డ్రిల్ వేపించాలని, అందుకు అవసరమైన 3 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ అధికారులకు ఆదేశించారు. విద్యనభ్యసించే విద్యార్థినిలు కనీస వసతులు లేకుండా ఎక్కడ కూడా ఇబ్బందులు పడకూడదని అన్నారు. ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్ విద్యార్థులకు, హాస్టల్‌కి కావాల్సిన బోరు (డ్రిల్) బుధవారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. బోర్ వెల్ డ్రిల్లింగ్‌కు సంబంధిత అధికారులు అందరూ పాల్గొని సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో విద్యాభివృద్ధికి అందరినీ సమన్వయం చేసుకొని పని చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్‌చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలు, సర్కిల్‌పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యపై ఎలాంటి శ్రద్ధ చూపలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేవంత్‌రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గతంలో నార్సింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎలాంటి వసతి, తరగతి గదులు లేవని, ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్‌కు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కమిటీ చైర్మెన్ వేణుగౌడ్, గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం

- గొట్టిముక్క గ్రామంలో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
- హాజరైన ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 11)ః రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని,ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు. సోమవారం రాత్రి వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్క గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... మిగతా 2లో

## నాసిరకం పనులతో

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణం...

**-నిబంధనలకు నీళ్లు.... -పట్టించుకోని అధికారులు**

**- శాశ్వత నిర్మాణం మూడు నాళ్ల ముచ్చటేనా....**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 11) ఆమనగల్లు పట్టణంలోని 15. వార్డ్ బ్రహ్మంగా రికాలనీలో నాసిరకం పనుల తో నూతన భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు కాలనీ వాసులు ఆరోపిం చారు. నిర్మాణంలో కాం ట్రాక్టర్ నిబంధనలకు నీళ్లు వదు లుతున్న పట్టిం చుకునే నాథుడు లేడని వారు వాపోతు న్నారు. కాలనీలో మున్సి పల్ సాధారణ నిధుల నుండి 8 లక్షల రూపా యలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టారు. మిగతా 6లో

# నూతన్ కల్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

**- అక్రమ నిర్మాణాలను సహించేది లేదు : పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి**



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 11) :మీ భూమి మాకు అమ్ముతారా...? లేకపోతే మీ భూమిలోకి వెళ్లకుండా ప్రహరీ గోడలు కడుతామని, గుంతలు తీస్తామని హెచ్చరిస్తూ రైతులను తమ భూములలోకి వెళ్లనివ్వకుండ ఇబ్బందులకు గురిచేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడను నిర్మించిన మంతెన ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ అక్రమ నిర్మాణాలను పంచాయితీ అధికారులు మంగళవారం కూల్చివేశారు. మండలంలోని నూతన్ కల్ గ్రామ పంచాయతీ పరిధిలో మిగతా 2లో

# బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం



**మొదటిపేజీ తరువాయి...** యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు.సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు.రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని,ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు,వెలుమలకు కాకుండా బిసి,ఎస్టీ,ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు.ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి,ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని,బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీ గా చేస్తుందన్నారు. డాక్టర్ అంబెద్కర్ రాజ్యాంగం రూప కల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు. ప్రకృతి కవి,కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ....గ్రామాలలోని ప్రజలు అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.అంబెద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు.అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు. ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని,కానీ మన దేశంలో సారవంతమైన నేలలు,భూమి,ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది. దానికి ముఖ్య కారణం కులమే అన్నారు. బాబా సాహెబ్ అంబెద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు. కులం పునాదుల పై జాతిని,నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు.మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్,బీజేపీ నియోజక వర్గ ఇంచార్జీ నవీన్ కుమార్,దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,కెవిపిఎస్ నాయకులు మహిపాల్,దళిత సంఘాల నాయకులు మల్లేశం,దానయ్య,విజయేందర్,బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామస్తులు ఆర్ .వెంకటేష్,ఆర్ సురేష్,బి.కుమార్,సహదేవ్,జె నర్సింహులు, యాదగిరి,రాందాస్, తదితరులు ఉన్నారు.

# వైకల్యా గుర్తింపు కార్డుకు యుడిఐడి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...**

సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి ) కార్డును పొందవచ్చని తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా లో సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా ర్యాంపు , త్రాగునీరు, టై లెట్స్ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. . ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్య అధికారి వెంకట రావణ, డి సి ఎచ్ ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, సుపరింటెన్డెంట్ వినోద్, డి పై ఎం నర్సిములు, ఎ పై ఎం కమలాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన్ కల్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు



**మొదటిపేజీ తరువాయి...**

గల సర్వే నెంబర్ 653, 672, 681, 682, 663లో సుమారు 150 నుంచి 200ల ఎకరాల భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ చేసి దాని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి వెంచర్ లోపలికి ప్రవేశించే దారిలో భారీ కమాన్ తో పాటు గేట్లు నిర్మించారు. దీంతో 697 సర్వే నెంబర్ లో ఉన్న తమ భూమిలోకి వెళ్లనివ్వకుండా పీబీఎస్వీ సత్యనారాయణ రాజు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా పంచాయతీ అధికారికి లిఖితపూర్వకంగా పృథ్వీరాజ్ అనే రైతు ఫిర్యాదు చేశాడు. ఇదే విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి సదరు ఫాం ల్యాండ్ నిర్వహకులకు, రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా దారికి అడ్డుగా నిర్మించిన కమాన్, 150 నుంచి 200ల ఎకరాలలో వేసిన రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు గ్రామ పంచాయతీకి సమర్పించాలని నోటీసులు జారీ చేశారు. సదరు వెంచర్ నిర్వాహకుల నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో మండల ఎంపీఓ సునీత, నూతన్ కల్ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, శ్రీరంగవరం పంచాయతీ కార్యదర్శి రమణ రెడ్డి, కొనాయిపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ లతో కలిసి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను జేసీబీ ద్వారా కూల్చివేశారు.

లిఅక్రమ నిర్మాణాలను సహించేది లేదు : పంచాయితీ కార్యదర్శి ఉమాదేవిలి

గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలు నిర్మించినా, ఎలాంటి వెంచర్లు చేసిన వెంటనే సదరు అక్రమ నిర్మాణదారులకు నోటీసులు అందజేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు వాటి యజమానులపై చర్యలు తీసుకుంటాం.

# మరమ్మతులు పూర్తి.. యథాతథంగా నీటి సరఫరా



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):ఓల్డ్ బాంబే హైవేలోని ముఘల్ రెస్టారెంట్ వద్ద 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ కు మరమ్మతులు పూర్తయ్యాయి. జలమండలి అధికారులు నిరంతరాయంగా పనిచేసి సోమవారం అర్ధరాత్రి సమయంలో మరమ్మతులు పూర్తి చేశారు. తెల్లవారుజామున ఆయా రిజర్వాయర్లలోకి నీటి సరఫరా జరగ్గా.. ఉదయం నుంచి మొదటగా ఆన్ లైన్ సప్లై చేశారు. తర్వాత డిస్ట్రిబ్యూషన్ రిజర్వాయర్లకు సరఫరా పునరుద్ధరించారు.ఈ నేపథ్యంలో ఎండీ అశోక్ రెడ్డి హైదర్ నగర్ రిజర్వాయర్ ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. షట్ డౌన్ వల్ల నీటి సరఫరా నిలిచి పోయిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశామని.. భారీ పైపు కావడం, 30 ఏళ్ల క్రితం నాటి పైపు కాబట్టి పనులు కాస్త ఆలస్యం అయ్యాయన్నారు. అయినా జలమండలి టెక్నికల్ టీమ్ సలహాలు, సూచనలతో వెల్డింగ్ సంబంధించిన యంత్రాలు, పనిముట్లు, నిర్మాణ సామగ్రిని అప్పటికే సమకూర్చుకుని పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. పనులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించిన ట్రాన్స్ మిషన్ అధికారులు, సిబ్బందిని ఎండీ ప్రశంసించారు. లీకేజీ వల్ల ప్రభావితమైన వాటిల్లో ఇంకా ఏ ప్రాంతానికైనా నీటి సరఫరా జరగకపోతే ట్యాంకర్ల ద్వారా సప్లై చేయాలని సూచించారు.అనంతరం రిజర్వాయర్ ప్రాంగణంలోని క్వాలిటీ అస్యూరెన్స్ వింగ్ (క్యూఏటీ) ల్యాబ్ ను సందర్శించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి నీటి నాణ్యత పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెస్టింగ్ విధానాల్లో టెక్నాలజీని వాడుకోవాలన్న ఆయన.. టెస్టుల ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. అప్ గ్రేడ్ చేయడానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తర్వాత అక్కడే ఉన్న స్టాఫ్ కాలేజ్ బిల్డింగ్, ట్రైనింగ్ సెంటర్, లైబ్రరీ, క్లాస్ రూములను పరిశీలించారు. అవసరమైన భవనాలకు రిపేర్లే చేయాలన్నారు. తర్వాత ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఎండీ సందర్శించారు. బుకింగ్, పెండెన్సీ సరళిని అడిగి తెలుసుకున్నారు. లీకేజీ ఘటన వల్ల ఈ ప్రాంతంలో 265 ట్రిప్పులు పెండింగ్ లో ఉన్నాయని అధికారులు ఎండీకి తెలుపగా.. వాటిని 12 గంటల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందితో రెండు షిఫ్టుల్లోనూ పనిచేయాలని సూచించారు. ఫిల్లింగ్ పాయింట్ వద్ద నీరు వృాఎథాగా పోతుంటే.. అవి ఇంకుడు గుంతల్లోకి పంపేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫిల్లింగ్ పాయింట్ల వద్ద సీసీ ఫ్లోరింగ్ చేయాలని, ప్రత్యేకమైన నిచ్చెన లాంటి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్.ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు అరవింద రెడ్డి, నారాయణ, జీఎంలు, ఓ అండ్ ఎం, ట్రాన్స్ మిషన్ అధికారులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో అంతరాయం.. సివరేజ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

## జలమండలి శాఖ అధికారులకు కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సూచన



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ ప్రజలకు నీరు అలాగే సివరేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలను తీసుకోవాల్సిన అవసరముందని స్థానిక కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సీఎన్.రెడ్డి జలమండలి శాఖ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆ శాఖ అధికారుల తోమం గళవారం తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి సమావేశం నిర్వహించి డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ నీటి సమస్య ఉంది, ఏఏ బస్తీలో సివరేజ్ పైప్‌లైన్ సమస్యలు ఉన్నాయి అన్న విషయంపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా అలాగే మురుగు నీరు పారడానికి ఇబ్బందులు కలుగుతున్న చోట పైప్‌లైన్‌కు మరమత్తులు చేయడంతో పాటు అవసరమైన చోట నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ఎస్టిమేషన్లు సిద్ధం చేయాలని సీఎన్.రెడ్డి అధికారులను కోరారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ఎండా కాలం కావడంతో ఎదురుకాబోతున్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించామన్నారు. రాబోవు రోజులలో డివిజన్ ప్రజలకు నీటి సమస్య అలాగే సివరేజ్ సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి శాఖ మేనేజర్లు రాజేందర్, సూర్యప్రకాష్ , జయప్రకాష్ , ప్రేంకుమార్, పలువురు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# యూసఫ్ గూడ శ్రీ చైతన్య బ్రాంచ్‌లో ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీ చైతన్య యూసఫ్ గూడ బ్రాంచ్‌లో ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయం కుటుంబ విలువలు పట్ల అవగాహన కల్పించి భావితరాలకు ఉత్తమ విద్యతోపాటు ఉత్తమ విలువలను కలిగిన ఉత్తమ పౌరులను అందించాలని శ్రీ చైతన్య ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ నీలా అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి బహుమతులు ఇచ్చి వారి ప్రేమను తెలియపరిచారు. తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి పిల్లలకు ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ విలువలు నేర్పిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత ప్రిన్సిపాల్ నీలా, అకాడమిక్ డీన్ రమేష్, ఎస్ ఇంచార్జ్ సరోజ, సి ఇంచార్జ్ శిరీష, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ లేఅవుట్లో డ్రైనేజీ పనుల్లో నాణ్యత లేదు...

- నాసిరకం పనులపై ప్లాట్ యజమానుల అసంతృప్తి..
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై.. కమిషనర్ చొరవ చూపాలి


పనుల్లో డస్ట్ ఉపయేగిస్తున్నారని ఆందోళన చేస్తున్న ప్లాట్ల యజమానులు

**మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చి 11 :** మేడిపల్లి హెచ్ఎండిఏ లేఅవుట్లో కాంట్రాక్టర్ చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు మచ్చుకైనా కనిపించడం లేదని హెచ్ఎండిఏ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపల్లి పద్మారెడ్డి, హేమంత్ కుమార్లు మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో కనీస నియమ నిబంధనలు పాటించక పోవడం శోచనీయమని, ఒకవైపు పనులు జరుగుతుంటే.. మరోవైపు పగుళ్లు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండిఏ అధికారి పర్యవేక్షణలో జరగాల్సిన పనులను కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా పనులను చేయడం ఇదేక్కడి విధానమని వారు ప్రశ్నించారు. అదేవిదంగా మ్యాన్ హెూల్స్ నిర్మాణాలకు గోనెసంచులు చుట్టి వాటర్ క్యూరింగ్ కూడా చేయడం లేదని, హెచ్ఎండిఏ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి లేఅవుట్ ఉనికికే ప్రమాదం ఏర్పడు తుందని ప్లాట్ ఓనర్లు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. జూన్ నెల నాటికి పూర్తి కావాల్సిన పనులు 10శాతం పనులు కూడా పూర్తి కాలేదని. పనులు సత్తనడకన కొనసాగుతు న్నాయని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఫోటోగ్రాఫర్స్ ఐక్య వేదిక - హెల్పింగ్ హాండ్స్

# నూతన బృందం బాధ్యతలు స్వీకరణ



కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 11): హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ (మన కోసం మనం) టీమ్ కార్యవర్గ సమావేశం నాగారంలో జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడానికి సమావేశంలో ప్రతిపాదన పెట్టగా, సభ్యుల ఏకగ్రీవ అంగీకారంతో మంగళవారం ఎన్నికలు పూర్తయ్యాయి.

**ఫోటోగ్రాఫీ, వీడియోగ్రాఫీ రంగంలో ఐక్యంగా ముందుకు...**

ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షుడు పీ. నర్సింగ రావు మాట్లాడుతూ,"ఫోటోగ్రాఫీ, వీడియోగ్రాఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయపడడం, వారి హక్కులను రక్షించడం మా ప్రధాన లక్ష్యం. పరిశ్రమలో సమర్థవంతమైన మార్పులు తీసుకురావడానికి సభ్యుల మద్దతుతో అనేక మంచి కార్యక్రమాలు చేపడతాం. ఐక్యంగా పనిచేస్తే రంగానికి మరింత గుర్తింపు తీసుకురాగలం" అని పేర్కొన్నారు.

**ఎన్నికైన నూతన కార్యవర్గం:** ప్రెసిడెంట్: పి. నర్సింగరావు (పద్మాలయ స్టూడియో, కీసర), వైస్ ప్రెసిడెంట్: కే. గణేష్ (సాయి కృప స్టూడియో, కుషాయిగూడ), జనరల్ సెక్రటరీ: జెల్లా శ్రీనివాస్ (డిజిటల్ ఐ, వనస్థలిపురం), జాయింట్ సెక్రటరీ: డి. గణపతి రావు (శ్రీ గణేష్ ఫోటోగ్రాఫీ, సైనిక్ పురి), ట్రెజరర్: కె. సత్యనారాయణ (సాయి రామ స్టూడియో, ఈసిఐఎల్), ఈసీ సభ్యులు: కె. మధు (మాధవి స్టూడియో, మునిరాబాద్), అఫ్జల్ (గీత్ స్టూడియో), నగేష్ (సాయి స్టూడియో), సతీష్ (విజయశ్రీ స్టూడియో).కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.డి. ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు బి. శివశంకర్, ఏ. రమేష్, డి.వి. ఆంజనేయులు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె పకృతి నర్సరీలను తనికి చేసిన పెద్దేముల్ ఎంపీఓ రతన్సింగ్

పెద్దేముల్, మేజర్న్యూస్(మార్చి 11): పెద్దేముల్ మండలంలోని గోట్లపల్లి గ్రామంలో మంగళవారం మండల ఎంపీఓ రతన్సింగ్ పల్లె పకృతి వనంతో పాటు నర్సరీలను తనికి చేశారు.ఎండ కాలంలో మొక్కలు ఎండి పోకుండా సమయానికి నీరు పోయాలని, ఒక్క మొక్క పాడైన చర్యలు తప్పవని పంచాయతి కార్యదర్శి పరమేశ్వర్కు ఆదేశించారు. ప్రభుత్వం లక్షల రుపాయలు నర్సరీలకు ఖర్చు పెట్టి నర్సరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అదేవిదంగా గిర్మాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంతో పాటు కంపోస్టు షెడ్ను పరిశీలించారు. గ్రామంలో సేకరిస్తున్న తడి చెత్త , పోడి చెత్తను కంపోస్టు షెడ్లో వేసేల చర్యలు తీసుకోవాలని పంచాయతి కార్యదర్శి చంద్రప్పకు సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండా చుడాలని, ఎ మైన సమస్యలు ఉంటే ఎప్పటి కప్పుడు పరిష్కరించేల చర్యలు చుడాలని పలు గ్రామాల పంచాయతి కార్యదర్శులకు తెలియచేసినట్లు చెప్పారు. పంచాయతి కార్యదర్శులు గ్రామాలల్లో అందుబాటుల్లో ఉండాలని కోరారు.


పెద్దేముల్ మండల గోట్లపల్లి గ్రామంలో నర్సరీలను తనికి చేస్తున్న ఎంపీఓ రతన్సింగ్

## ఐదవ రోజు ఎనమిది మంది విద్యార్థులు గైరాజర్ – చీఫ్ సూపర్డెంట్ అన్వర్




పెద్దేముల్, మేజర్న్యూస్ (మార్చి 11): ఐదవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. ఎనమిది విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షల చీఫ్ సూపర్డెంట్ అన్వర్ మంగళవారం తెలియచేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు. మొత్తం 261 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా, ఎనమిది గైరాజర్ కాగ, 253 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చెప్పారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని , చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్రెడ్డి తెలియచేశారు.పరీక్ష నిర్ణిత సమయానికి విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయిన కేంద్రంలోని అనుమతించ వద్దని ఇంటర్ బోర్డు నిబందనలు విధించడంతో విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.

## బీరువాలో ఉన్న బంగారం, వెండి అపహరణ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః బీరువాలో ఉన్న బంగారం, వెండి అపహరణకు గురైన ఘటన కుల్కచర్ల మండలం పోలీస్ స్టేషన్ లో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కుల్కచర్ల గ్రామానికి చెందిన మహ్మద్ అమీనా బేగం కుల్కచర్లలో జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాల పక్కన ఓ ఇంట్లో కూతురు ఆసియా, తల్లి సలీమా తో నివాసం ఉంటున్నారు. కాగా బతుకుదెరువు కోసం అమీనా బేగం హైదరాబాద్ లోని కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ అప్పుడప్పుడు కుల్కచర్లకు వస్తు వెళ్తుంది. అయితే ఈనెల 9న తల్లి, కూతురు నీ చూసేందుకు వచ్చి సాయంత్రం తిరిగి వెళ్ళింది. అయితే రంజాన్ కానుకగా హైదరాబాదులోని ఉప్పల్ లో కుట్టు మిషన్ ఇస్తున్నారని తన కూతురికి చెప్పడంతో ఇల్లు తాళం వేసి హైదరాబాద్ వెళ్ళింది. తర్వాత కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పడంతో ఈనెల 11న ఇంటికి వచ్చి చూసి సరికి ఇల్లు తాళం విరగొట్టి బీరువాలో ఉన్న తులం నర బంగారం, 20 తులాల వెండి అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అమీనా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

## మంజీరా పైప్ లైన్ వేశారు..

# వాటర్ ఇవ్వడం మరిచారు..!





కీసర, మేజర్ న్యూస్ (మార్చి 11)ః మంజీరా నీటి పైప్ లైన్ వేసిన రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ నీటి సరఫరా ప్రారంభించక పోవడంతో నాగారం మున్సిపాలిటీ, గోధుమకుంట ఎలిఫెంట్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 900 కుటుంబాలు నివాసముండే ఈ కాలనీలో 2022లోనే మంజీరా పైప్ లైన్ ఏర్పాటు చేసిన జలమండలి అధికారులు, నీటి సరఫరా నిలిపివేయడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది.వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో భూగర్భజలాలు తగ్గిపోతుండటంతో బోర్ల నీరు కూడా దూరమవుతోంది. కాలనీవాసులు పలుమార్లు జలమండలి, మున్సిపల్ అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడంతో, తక్షణమే సమస్య పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఇండ్లలోని బోర్లు చెడిపోతే తాగునీటి కోసం మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది. మంజీరా నీరు కాలనీలోకి అందేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ? కోటేశ్వరరావు, కాలనీ వాసి. అధికారులు సత్వర స్పందన చూపించి, మంచినీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# వర్గీకరణ అమలుపరిచాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చ్ 11): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు పరిచాకే ఉద్యోగ నియమకలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో ఒకటవ రోజు నిరసన రీలే నిరాహార దీక్ష చేపట్టారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్1,గ్రూప్2, గ్రూప్3 లతో పాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు మాదిగలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుకునే దళితులకు తీరని ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు ముమ్మాటికీ వాస్తవమని స్పష్టం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కందుకూర్ అధ్యక్షుడు మల్లెపల్లి కృష్ణ మాదిగ, ఎంఎస్పి గానుగుపేట జంగయ్య,మాజీ జడ్పిటిసి పెద్దరామయ్య, సీనియర్ రాజకీయ నాయకులు మంద పాండు, పాప గళ్ళ జంగయ్య, ఆలేటి కృష్ణ, మాదిగ, తాండ్ర బాలయ్య, సింగారం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న మూడు దేవాల భూములను కౌలుకు వేలం : ఈవో వి.నరేందర్

మోమిన్పేట్, మేజర్న్యూస్ (మార్చి 11)ః

మోమిన్ పేట్ మండల పరిధిలోని శ్రీ బాలాజీ దేవాలయం శ్రీ మాణిక్ ప్రభుదేవాలయం శ్రీ విఠలే శ్వరదేవాలయం భూములను కౌలుకు వేలం వేయనున్నట్లు ఈ వో వి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను కౌలుకు వేసుకునేందుకు ఈనెల 17వ తేదీ సోమవారం ఉదయం11 గంటలకు శ్రీ మాణిక్ ప్రభు దేవాలయం వద్ద వేలం వెయ్యనున్నట్లు తెలిపారు ఆసక్తి గలవారు. రూ. 3000 డిపాజిట్ చేసి ఈ వేలంలో పాల్గొన గలరని ఆయన కోరారు.

# రంజాన్ మాసంలో ఖర్జురకు ప్రత్యేక స్థానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 11):రంజాన్ మాసంలో మొదటి ప్రాధాన్యత ఖర్జూర పండ్లది. ముస్లింలు ఉపవాసం ఉండి సాయంత్రం దీక్ష విరమణ చేసేటప్పుడు మొదట తినేది ఖర్జూర, తర్వాత ఇతర ఫలాలు తీసుకుని నీరుతాగి ఉపవాస దీక్షను విరమిస్తారు. మహ్మద్ ప్రవక్త కూడా ఉపవాస దీక్షలో మొదటి ప్రాధాన్యం ఖర్జూరకే ఇచ్చేవారు. మహ్మద్ ప్రవక్త స్వర్గలోకం నుంచి వచ్చిన అనంతరం, అజ్వాఖర్జూర్, బర్నీ ఖర్జూరను తినేవారు. ముస్లింలు ఇంట్లో ఖర్జూర చెట్టును పెంచితే ఆ ఇల్లు సుఖశాంతులతో ఉంటుందని చెప్పేవారు. దీంతో ముస్లింలు ఎక్కువగా ఖర్జూరలతోనే ఉపవాస దీక్ష విరమిస్తారు. గత సంవత్సరం రంజాన్ నెలలో 250 లారీల ఖర్జూరాలు అమ్ముడయ్యాయి. ఈ సంవత్సరం ఇప్పటికే హైదరాబాద్ కు వంద లారీల ఖర్జూరాలు వచ్చాయాని ఖర్జూరాల వ్యాపారి మొహమ్మద్ మునవర్ హుస్సేన్ తెలిపారు.పాత బస్తి షమ టాకీస్ వద్ద గల తమ షాప్ లో మునవర్ డెట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ లో సంవత్సరం పొడవున ఇరాన్, ఇరాక్, , ఫలస్తిన్, ఆఫఘానిస్తాన్ సౌదీ అరబియా, మదీనా, అలాజీరియా, ఇరాక్, జోర్డన్,నుంచి దిగుమతి చేసు కుంటారు. ఖర్జూర పండ్లలో ఎన్నో రకాలు ఉన్నాయి. జవాది, సియా, జరత్, అంబార్, అజ్వా, బర్ని, ఖర్జ్మూరాల ధర చాలా ఎక్కువగా ఉంటుంది. జవాది, సియా, జరన్, అంబార్ ఖర్జూరలు రూ. 18 వందం నుంచి రూ. 2500 వరకు ఉంటాయి. పహద్, మరియం, మదిన, ఫనల్ ఖర్జూర్, అంబర్, మబరువు, రాతిక, జన్నాత్, జయినబ్, బేధాన,రూ. 100 నుంచి 1600 వరకు ఉంటాయి. ::వంద గ్రాముల్లో పోషక విలువలు::భోజ్య భాగం 86శాతం, తేమ 15.3 గ్రాములు, కొవ్వు 0.4 గ్రాములు, ప్రొటీన్ 2.5 గ్రాములు, పిండిప దార్థాలు 75,8 గ్రాములు, పీచుపదార్థాలు 3.3 గ్రాములు, కాల్షియం 120 మిల్లీ గ్రాములు, ఫాస్పరస్ 50మిల్లి గ్రాములు, ఇనుము 7.3 మిల్లి గ్రాములు, విటమిన్-సి మిల్లి గ్రాములు, ధయామిన్ 10 1 మిల్లి గ్రాములు, లైట్ మిన్ విట మిల్లీ త మిలి నయాసిన్ 1.3 మిల్లి గ్రాములు, విటమిన్- ఎ 44 మిల్లి గ్రాములుఉంటాయి యని ప్రముఖ యూనని వైద్యుడు టౌహిద్ తెలిపారు.ఖర్జూరతో లాభాలు...ఆకలిదప్పులను హరించి శరీరానికి సత్వరం శక్తిని సమకూర్చే సుగుణాలు ఉన్న అద్భుత ఆహార ఔషధంగా ఖర్జూరపండుకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రధానంగా ఉపవా సదీక్షల్లో ఉండేవారు ఈ పండ్లను తింటుంటారు. ప్రస్తుతం రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ఈ ఖర్జూర పండ్లు విరివిరిగా మార్కెట్లలో దొరుకుతాయి. ఈ ఖర్జూరాలు పసి పాపలు, గర్భిణులు, వృద్ధులు అందరికీ ఆరోగ్య దాయకమే ఇనుము, కాల్షియం, పోటాషియం, విటమిన్లు,చక్కర మూలాలు పుష్కళంగా ఉంటాయి.పీచు పదార్థాల శాతం కూడా అదికమే. సత్వరశక్తి లభించ డంతోపాటు శారీరక వ్యవస్థలోని లోపాలను సరిచేసేందుకు సహకరిస్తుంది. ప్రధానంగా గర్భిణులకు రోజూ నాలుగు ఖర్జూరాలను ఇతర పళ్లతోపాటు ఉదయాన్నే ఇలా ఆహారంతో ఇస్తే మంచి శక్తితో పాటు విటమిన్లు లభ్యమవు తాయి. అధికవిరోచనాలు అయినప్పుడు నాలుగుపండ్లు ఉడకబెట్టి రసం తీసి మేకపాలు, లేదా ఆవుపాలతో తీసు కుంటే వెంటనే ఫలితం కనిపిస్తుంది. నిరంతరం ప్రయాణాలు సాగించేవారు తరచుగా ఈ పండ్లను తింటే మంచిది. ఖర్జూరపండును బాదంపప్పుతో కలిపి తీసుకుంటే నొప్పులు త్వరగా తగ్గి చురుగ్గా ఉండగలుగుతారు. ఈ ఖర్జూరాలను అధికంగా తీసుకుంటే అజీర్ణంతోపాటు పైత్యం వచ్చే ప్రమాదం ఉంది.. చక్కెర వ్యాధి గ్రస్తులు, స్థూలకాయులు డాక్టర్ సలహాల తర్వాతే ఖర్జూరాలను వాడాలి ఉపవాస దీక్షలు వదిలే సమయంలో ప్రథమంగా ఖర్జూరాలను తినడం అనవా యితీ.

# ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అన్ని ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి : కోండి గారి మహేందర్ మాదిగ







మొయినాబాద్ మేజర్ న్యూస్ ( మార్చి 11 )ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెనివెంటనే వర్గీకరణ చేసినాకనే ఉద్యోగ నియమకాలు చేపడతామని భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట చెప్పారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోండి గారి మహేందర్ మాదిగ అన్నారు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు తెలంగాణ వ్యాప్తంగా పట్టాలని ఎమ్మార్పీఎస్ వస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట కొండిగారి మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై తీర్పు ఇచ్చిన వెంటనే సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చేపడతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు అప్పటివరకు ఉద్యోగ నియామకాలు ఏవి చేపట్టబోమని చెప్పి ఇప్పుడు నియామకాలు ఎలా చేపడుతారని వారు ప్రశ్ని నేడు మాట నిలబెట్టుకోకుంటే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు గ్రూప్ 1గ్రూప్2 గ్రూప్ 3 తో పాటు ఇతర ఉద్యోగ నియామక ఫలితాలను ఈనెల 19వ తారీఖు వరకు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది దానివల్ల దళిత కులాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ నెల 12న శాసనసభ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత తీసుకొస్తామని సీఎం చెప్పారని ఆ ప్రక్రియ పూర్తికాకుండానే ఉద్యోగాల భర్తీని ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు వర్గీకరణ చట్టబుద్ధత కానీ పక్షంలో ఏ లాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల నిరసన సెగ తగులుతదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలోగ్గి ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకొని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహార శైలి ఉన్నది వెంటనే ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి లేదంటే రేవంత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం ఉన్నారు చట్టబద్ధత కల్పించేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉంటాయి గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఎలాంటి నిర్ణయం తీసుకున్న దాని పాటిస్తామన్నారు అసెంబ్లీ ముట్టడికైనా మాదిగలు అందరూ సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలోమొయినాబాద్ మండల ఉప అధ్యక్షులు దార్గు పల్లి రాజు మాదిగ సీనియర్ నాయకులు బోడ బిక్ష పతి మాదిగ మైసని పీటర్ మాదిగ బోడ పెద్ద భాస్కర్ మాదిగ నాగిరెడ్డి గూడా అనిల్ ధీప్ కుమార్ కనకమామిడి అధ్యక్షులు జై. సురేష్ మాదిగ నక్కలపల్లి అధ్యక్షులు గోపాల్ మాదిగ చిల్కూర్ అధ్యక్షులు యూ. వీరేష్ మాదిగ విక్రమ్ మాదిగ రెడ్డి పల్లి అధ్యక్షులు గడ్డం సుధాకర్ మాదిగ చిల్కూర్ శేఖర్ మాదిగ కత్తుల ప్రవీణ్ మాదిగ కిరణ్ మాదిగ కె. కొండిగారి మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి


## – ఎస్‌డ బ్ల్యూయూ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కే.రాజిరెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11): ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్‌డ బ్ల్యూయూ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కే.రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మెహదీపట్నం డిపో వద్ద ఎస్‌డ బ్ల్యూయూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌కు రాజిరెడ్డి హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో తాము ప్రధాన పాత్ర పోషించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం మార్చి 24 వ తేదీలోపు సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల 25 వ తేదీన విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగప్ప, కేటీరెడ్డి, కే.దినేష్, జి.కోమల్ రెడ్డి, పి.శోభన్ కుమార్, ఎండీ షరీఫ్, ఎండీ ఇబ్రహం, ఆర్.శ్రీను, అనిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చంద్రకాంత్

## –చంద్రకాంత్‌ను సన్మానించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 11)ః వ్యవసాయ కుటుంబంలో జన్మించి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై అందరితో శభాష్ అనిపించుకున్నాడు. శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు విఠలయ్య, వినోద దంపతుల రెండో కుమారుడు ఒగ్గు చంద్రకాంత్ గ్రూప్-4లో రాష్ట్రంలో 27ర్యాంక్, జూనియర్ లెక్చరర్ రాష్ట్రంలో 3వ ర్యాంక్, గ్రూప్-2లో రాష్ట్రంలో 27 ర్యాంక్‌లు సాధించి అందరి మన్ననలు పొందారు. నేటి పోటీ ప్రపంచంలో పట్టుదలతో చదివి తల్లిదండ్రులు కన్న కలాలను నిజం చేశాడు. ఈసందర్భంగా ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపికైన చంద్రకాంత్ మాట్లాడుతూ.... తమది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు వ్యసాయం చేసి తనను ఎంతో కష్టపడి చదివించారు. వారి కష్టం చూసి ఎలాగైన ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాను. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు మంచి సేవలందించడమే నా లక్ష్యమని తెలిపారు. చంద్రకాంత్ చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరాడు. చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా చంద్రకాంత్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అక్కలు, బావలు శ్రీశైలం, లక్ష్మి, శ్రీరాములు, సుప్రియ శాలువాతో సత్కారించి అభినందనలు తెలియజేశారు.

# హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా రిసోర్స్ పర్సన్ రామ్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చ్ 11): హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా రిసోర్స్ పర్సన్ రామ్ రెడ్డి తెలిపారు తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మీదకు కందుకూరు మండలంగుమ్మడి వెల్లి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ, లింకు వర్కర్స్ స్కీం ప్రాజెక్టు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు శిబిరంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రజలందరూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని తెలియజేశారు. తెలియని వారితో అక్రమ సంబంధాల వల్ల హెచ్ఐవి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. శిబిరంలో 75 మందికి రక్త పరీక్షలు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ గౌరవ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ రఘు,లింకు వర్కర్ రజిత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు పోలీస్ సర్కిల్‌ను తనిఖీ చేసిన శంషాబాద్ డిసిపి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 11) ఆమనగల్లు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం శంషాబాద్ డిసిపి బి. రాజేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ రికార్డులను, కేసులలో పట్టు బడిన వాహనాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఐ ప్రమోద్ కుమార్, ఎస్సైలు వెంకటేష్, సీతారామ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారం 7వ వార్డులో బస్టాండ్ తొలగింపు

● స్థానికుల ఆగ్రహం, అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్




తొలగించిన బస్ స్టాండ్

కీసర, మేజర్ న్యూస్ (మార్చి 11)ః నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు ఎస్వీ నగర్ మెయిన్ రోడ్, విజయ హాస్పిటల్ గేట్ ప్రక్కన సుమారు 25 సంవత్సరాలుగా ఉన్న బస్టాండ్‌ను రాత్రికి రాత్రే తొలగించడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. సంబంధిత మున్సిపల్ శాఖల అనుమతి లేకుండానే విజయ హాస్పిటల్ యాజమాన్యం ఈ చర్య చేపట్టిందని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న 9వ వార్డు నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి స్పందిస్తూ, బస్టాండ్‌ను అక్రమంగా తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బస్టాండ్‌ను తిరిగి అదే ప్రదేశంలో నిర్మించాల్సిందేనని డిమాండ్ చేశారు. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రయాణికులకు నిలువ నీడ లేకుండా పోయిందని, స్కూల్ పిల్లలు, కాలేజ్ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించాలని హెచ్చరికబస్టాండ్ పునరుద్ధరణకు వెంటనే చర్యలు తీసుకోకపోతే, రాబోయే ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ ప్రజలందరితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. అలాగే, సీడీఎంఏ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు శ్రీనివాస్ రావు, వీరా రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, మద్రి కొండల్ రెడ్డి, దుడికి ప్రభు కిరణ్, కోటేశ్వర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

● పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వరరావు




పీర్జాదిగూడ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 11)ః రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వరరావు తెలిపారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగర పరిధిలోని పలు ప్రధాన కూడళ్లలో అధికారులు చలివేంద్రాల ను ఏర్పాటు చేశారు. రానున్న వేసవి కాలం నేపథ్యంలో ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని కమిషనర్ టిఎస్విఎన్. త్రిలేశ్వర్రావు ఆదేశాల మేరకు అధికారులు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రధాన కూడళ్లు కెనరానగర్ లేబర్ అడ్డ, ఉప్పల్ బస్ డిపో, డీ మార్ట్, పీర్జాదిగూడ కమాన్, తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడ నీటి సరిఫరా చేసేందుకు సిబ్బంది సరిపడ మంచినీరును అందిస్తున్నారు.. రోడ్డుపై పయనించే వాహనదారులు. వివిధ పనులపై వేళ్లే ప్రజలు చలివేంద్రాల వద్ద తమ దాహాన్ని తీర్చుకుంటున్నారు. నగరంలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలు వేసవి కాలం మొత్తం కార్పొరేషన్ నిర్వహణలో నిరంతరం కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అవసరమైతే మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.



పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ త్రిలేశ్వరరావు

# అభ్యాసన సామర్థ్యాలపై ఎఫ్ఎల్ఎన్ సర్వే



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీ లిస్తున్న ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర పరిశీల కులు జైన్

కొడంగల్, మార్చి 11 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర బృందం పరిశీలకులు జైన్, డైట్ ఫీల్డ్ పరిశీలకురాలు మమత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. రాష్ట్ర ఎన్‌సీఈఆర్‌టీ నిబంధనల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అకాడమిక్ మూల్యాంకనం నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో రెండో తరగతి విద్యార్థులకు విద్యార్థుల బేసిక్ అంశాలపై ఆన్‌లైన్ సర్వే మార్చి 12 వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. మూడు రోజుల సర్వేలో భాగంగా మొదటి రోజు సోమవారం తెలుగు, మంగళవారం గణితం, బుధవారం ఆంగ్లంలో విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించన్నుట్లు తెలిపారు. కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్, బుల్కాపూర్, గుండ్లకుంట, అంగడిరైచూర్ ఉర్దూ మీడియం, చిట్లపల్లితండా ప్రాథమిక పాఠశాలలతో పాటు హస్నాబాద్ ప్రాథమికొన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలపై సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన తాండూరు డివిజన్ పోలీస్‌లు

● ఒక్క లక్ష 10వేలు ఆర్థిక సహాయం చేసిన తోటి పోలీస్‌లు ● ఆదర్య పడకండి అండగా ఉంటాం ● తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి వెల్లడి



ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (మా ర్చి 11)ః
వికారాబాద్ జిల్లా తాండూరు డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మానవత్వాన్ని చాటుతూ ముందుకు సాగారు తాండూరు టోన్‌లోని వాల్మీకి నగర్‌లో నివాసం ఉండే కానిస్టేబుల్ కావాలి రవీందర్ కుటుంబాన్నిమంగళవారం నాడు తాండూరు డిఎస్ పి బాల కృష్ణ రెడ్డి, రూరల్ సీఐ నగేష్, కరణ్ కోట్ ఎస్ఐ, విట్టల్ రెడ్డి తదితరులు కలిసి ఒక్క లక్ష పది వేల రూపాయలు అందజేశారు. గత ఆరు నెలల పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న రవీందర్ గుండె పోటుతో మరణించారు. తాండూరు డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, అందరు కలిసి తమ తమకు తోచిన విదంగా సహాయం చేయాలని డబ్బులు జమ చేసి రవీందర్ భార్యకు, వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఆదర్యపడకండి అండగా ఉంటాం అని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉంటే డిపార్ట్మెంట్ అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరణ్ కోట్, యాలల, పెద్దేముల్. ఎస్ఐలు విట్టల్ రెడ్డి, గిరి, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన

బొంరాస్‌పేట్, మార్చి 11 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై ఏఆర్ఐ నుంచి శాస్త్రవేత్త దామోదర్‌రాజు రైతులకు అవగాహన కల్పించారు. వరి పొలంలో నీటి ఎద్దడిని తట్టుకోవడంలో మెళకువలపై వివరించారు. వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో రైతులు వరి పొలంలో చిరు పొట్ట దశ నుంచి పాలు దశ వరకు నీటి ఎద్దడి నుంచి కాపాడుకునేందుకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు రశీదులు అందించాలని దుకాణాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, మండల వ్యవసాయ అధికారులు తులసి, విస్తరణ అధికారులు స్వాతి, శైలజ, వసీమ్, పవన్, జగదీశ్ పాల్గొన్నారు.



రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి, అధికారులు

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

## కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి



గ్రామస్థులతో మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

బొంరాస్‌పేట్, మార్చి 11 (మేజర్‌న్యూస్): గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామంలో ఆయన పర్యటించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి అదనపు తరగతి గదులు, మెట్లకుంట రచ్చకట్ట నుంచి హనుమాన్ దేవాలయం వరకు సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ, అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ కమ్యూనిటీ హాల్, పంచాయతీ భవనాలను పరిశీలించారు. అభివృద్ధి పనులకు నిధుల మంజూర్ కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు. అదే విధంగా జానకంపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు దగ్గర వంతెన పనులను పరిశీలించారు. అనంతరం కొత్తూర్, రేగడిమైలారం గ్రామాల్లో వివిధ పనుల కోసం నివేదికలు తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, మల్లేశ్, భీమ్‌రావు, భీమ్‌రెడ్డి, కిష్టప్ప, బాబు మీయ, హాజీబాబా, నార్యానాయక్, మల్లప్ప, పంచాయతీ కార్యదర్శి, సిద్దు, శ్యామయ్య యాదవ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుల్జా భవాని పూజ కార్యక్రమాలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న తండావాసులు


కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః కుల్కచర్ల మండల పరిధిలోనీ తిర్మలాపూర్ గ్రామపంచాయతీ తుపాకుల తండాలో తుల్జా భవాని పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ నిర్ణయం మార్చుకోవాలి

▶▶ ఫ్యూచర్ సిటీ పేరుతో ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్ సంస్థలో కొన్ని గ్రామాలకు అన్యాయం

▶▶ రంగారెడ్డి జిల్లాలో కలిసిన నాలుగు మండలాలతో కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలి

▶▶ సర్కార్ నిర్ణయం మారకపోతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం ▶▶ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 11): రేవంత్ సర్కార్ అనాలోచిత నిర్ణయాల వల్ల రంగారెడ్డి జిల్లాలో కలిసిన నాలుగు మండలాల ప్రజలకు అన్యాయం జరగబోతుందని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కడ్తాల్, యాచారం, మంచాల, ఆమనగల్లు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలోని రెవెన్యూ గ్రామాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కొరకు కార్పొరేషన్ సంస్థను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతుందన్నారు. ఈ మేరకు మంగళవారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవతను దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి దశరథ్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల ప్రజలు, ముఖ్యంగా గిరిజనులకు ముప్పు కలిగించే ఈ సమస్య పైన ఎస్టీ కమిషన్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఒకవేళ తమ డిమాండ్ నెరవేరకపోతే ఎంతటి ఉద్యమానికైనా వెనకాడబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, మాజీ ఎంపిటిసిలు సువాలి పంతు, సరితా పంతు, ప్రియా రమేష్, బిఆర్ఎస్ కడ్తాల్ గ్రామకమిటి అధ్యక్షులు కడారి రామకృష్ణ వివిధ గ్రామాల నాయకులు పత్యానాయక్, యాదయ్య తులసి రామ్ నాయక్, శ్వేతాబునాథ్, హరిచంద్ నాయక్, లోకేష్ నాయక్, భారతమ్మ నర్సింహ్మాగౌడ్, నర్సింహ్మా, పాండు, బాబా, రామచంద్రయ్య, సిహెచ్ మహేష్, శ్రీకాంత్, జంగయ్య, పాండు, శ్రీను, గోపాల్, జైపాల్, రవి, వినోద్ పాల్గొన్నారు.


## తప్పుడు వార్తలు రాస్తే సహించేది లేదు

- ఆధారాలు లేని కథనంతో నన్ను బద్నాం చేశారు
- చట్టపరమైన చర్యలకు వెనుకాడను - విలేకరిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తొల్కట్ట మాజీ సర్పంచ్ శ్రీనివాస్



మొయినాబాద్, మేజర్ న్యూస్ ( మార్చి 11 ) : నాపై నిరాధారమైన వార్తలు రాసి వ్యక్తిగతంగా నన్ను బద్నాం చేశారని ఆరోపిస్తూ... అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఓ పత్రిక విలేకరిపై మంగళవారం నాడు మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు తోల్కట్ట సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్. తనకు ఎలాంటి సబంధంలేని అంశంలో అసత్య కథనాలను ప్రచారం చేస్తూ ప్రేమ్ సాగర్ అనే రిపోర్టర్ ఉద్దేశ్య పూర్వకంగా తనను బద్నాం చేయడంతో పాటు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తే సహించేది లేదని శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడిన శ్రీనివాస్... తోల్కట్ట రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ విషయంలో అసత్య ఆరోపణలు చేస్తూ... ఎలాంటి సంబంధం లేని నాపై తప్పుడు వార్తలు రాశారని ఆరోపించారు. ఓ ప్రజాప్రతినిధిగా విలువలతో కూడిన రాజకీయ ప్రస్థానం చేస్తున్న నాపై తప్పుడు కథనాలు ప్రచురించి బద్నాం చేసేందుకు కుట్ర పన్నారని అని అన్నారు. విలేకరులు వాస్తవాలను బయటకు తీయాలని ఆయన హితువు పలికారు.

## కారు అదుపు తప్పి స్తంభాన్ని ఢీకొట్టిన కారు ఒకరి మృతి






గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11): కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట్ మండల పరిధిలోని ఎంజీఐటీలో చదువుతున్న శ్రీకర్, హేమసాయి, వివేక్, సృజన్, కార్తికేయ, హర్షలు కారు (టీఎస్08ఈజీ 4929) లో వెళ్తున్నారు. ఈ క్రమంలో కారును శ్రీకర్ వేగంగా నడుపుతుండగా నియోపోలిస్ వద్ద కారు అదుపు తప్పింది. దీంతో విద్యుత్‌స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 11): మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో మల్టి నేషనల్ కంపెనీ(ఎంఎన్సీ)సహకారంతో మహిళా మెగా జాబ్ మేళా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్‌మేళాను జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు సమయాన్ని వృథా చేయకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు అబల కాదు సబల అని నిరూపించాలన్నారు. అనంతరం జాబ్ మేళాకు 122 మంది హాజరు కాగా 99మందిని ఎంపిక చేసి ఫాక్స్‌కాన్ కంపెనీ ద్వారా నియామక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, షాబాద్ దర్శన్, చంద్రారెడ్డి, మహేందర్‌ముదిరాజ్, చంద్రశేఖర్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కంపెనీ సిబ్బంది, మహిళలు తదితరులు ఉన్నారు.

## నాసిరకం పనులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం...

మొదటిపేజీ తరువాయి...

నిబంధనల ప్రకారం డ్రైనేజీ కి వినియోగించే పైపులను గుంత తీసి వేయాల్సి ఉండగా అదేమీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్ పాత డ్రైనేజీ కాలువలోనే భూమి లెవెల్ లో పైపులు వేసి పై నుండి మట్టి ని పోసి మ్యాన్ హోల్స్ నిర్మాణం చేపట్టినట్లు వారు చెప్పారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణం మూడు నాళ్ళ ముచ్చటగా మరే ప్రమాదం లేకపోలేదని వారు పేర్కొన్నారు. పైపుల పై నామమాత్రంగా మట్టి పోయడంతో పెద్ద వాహనాలు ఈ రోడ్డుపై వెళ్తే పైపులు పగిలిపోయే ప్రమాదం ఉందని, ఫలితంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను నాణ్యతగా చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఏఈ శ్రీనివాస్ వివరణ..... ఈ విషయమై మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ ను మేజర్ న్యూస్ వివరణ కోరగా పైపుల లెవలింగ్ కోసం సీసీ రోడ్డును త్రవ్వొద్దన్న ఉద్దేశంతో కొంత దూరం పాత మురికి కాలువ లోనే పైపులు వేసినట్లు చెప్పారు. గుంత తీసి పైపులైన్ నిర్మాణం చేపడితే పైప్ లైన్ లెవెల్ కుదురక మురుగు నీరు జామ్ అయ్యే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరుడి కళ్యాణోత్సవం

హాజరై పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 11): కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డిలతో పాటు వివిధ పార్టీల నేతలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు హాజరై కళ్యాణోత్సవ అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గిరిజనులు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

★ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్




కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 11) గిరిజనులు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ తెలిపారు. మంగళవారం కడ్తాల మండల పరిధిలోని మైసిగండి అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకోవడానికి వెళ్తున్న హుస్సేన్ నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ లను కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కందుకూర్ చౌరస్తాలో స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ... గిరిజన నాయకులు ప్రభుత్వపరంగా పథకాలు పొంది ముందుకు ఎదగాలని అన్నారు. ప్రభుత్వపరంగా అన్ని పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీశైల నాయక్, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి, మండల కార్యదర్శి చిలుకల రఘునందన్, గిరిజన మోర్చా నాయకులు భాస్కర్ నాయక్, బాలు నాయక్, ఆగ్లిష్ నాయక్, బి భాస్కర్ నాయక్, యు రాజు, భాను ప్రకాష్, కిరణ్, వినోద్, రాజ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో రావలకోల్ల రాజు అంత్యక్రియలు



రావులకోల్ల రాజు(ఫైల్)

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు హిమగిరి నగర్ కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు రావులకోల్ల రాజు ఆదివారం మరణి ంచడంతో స్థానికులు, పలు రాజకీయ నాయకులు కన్నీటి పర్యంతమయ్యారు. పదిమందితో కలివిడిగా మెలిగే మనిషి అని గుర్తు చేసు కున్నారు. ఆకస్మికంగా మరణించడంతో తట్టుకోలేక పోతున్నామని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం గంధంగూడలోని స్మశానవాటికలో రాజు అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. రాజు మృతికి పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

● ఇందిరమ్మ కమిటీ సభ్యులే కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లు.. ● పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



ఇందిరమ్మ కమిటీ నియోజక వర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 11)ః ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ కమిటీ సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళ వారం పరిగి పట్టణంలో మినీ స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన పరిగి నియోజ కవర్గ స్థాయి ఇందిరమ్మ కమిటీల సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల అధికారులులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారానే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేసి మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ గ్రామాల్లో పేదరికంలో ఉన్నటువంటి వారిని గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు వచ్చేట్టు ఎంపిక చేయాలని సూచించారు. త్వరలో రేషన్దుకాణాల్లో సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు పేర్కొన్నారు. అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులు రేషన్ కార్డుల లబ్ధిదారులను మీరు ఎవరన్నా లేకపోతే వారిని మంజూరు చేయించే భాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులే కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని



పరిగి, వికారాబాద్ నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్

తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకో వాల్సిన భాధ్యత మీ పైన ఉందన్నారు. పరిగి నియోజకవర్గంలో పరిగి పట్టణం లో కొత్తకుంట చెరువు పునరుద్దరణకు రూ.29 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది అని తెలిపారు. రూ.120 కోట్లతో పరిగి వికారాబాద్ వరకు 4 లేన్ల రోడ్డు నిర్మాణానికి, రూ.120 కోట్లతో పరిగి షాద్ నగర్ నాలుగు లేన్ల రోడ్ల రహదారి నిర్మాణానికి, రూ.100 కోట్ల రూపాయలతో ఘడ్సింగాపూర్ – రంగారెడ్డి పల్లి డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా పేదలకు న్యాయం చేయాలని మాలిక సదుపాయాలు, లోన్ల మంజూరు, చేస్తున్నామని పేర్కొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని మహిళా సంఘాలను బలపరుస్తూ మరియు వారికి ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా సబ్సిడీ క్రింద అనేక పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. పరిగి సమగ్ర అభివృద్ధి కోసం నేటి నుండి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశంలో సాగునీటి కోసం కొందుర్గు,పరిగి,లక్ష్మీదేవి పల్లి ప్రాజక్టు నిర్మాణం కోసం నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. అనంతరం వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల్లో ఉన్నా పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్, డి ఆర్ డి ఏ పిడి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మానగర్ గ్రామంలో ఘనంగా కట్ట మైసమ్మ బోనాల జాతర

● హాజరైన బిజెపి నియోజకవర్గ నాయకుడు వడ్ల నందు



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః మండల పరిధిలోని తిమ్మా నగర్ గ్రామంలో మంగళవారం కట్ట మైసమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఆడపడుచులు బోనమెత్తి ధూప,దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నియోజకవర్గ నాయకుడు, దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, కలిసి మెలిసి ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. వీరి వెంబడి బిజెపి నాయకులు రుద్రారం వెంకటయ్య,కావలి అంజయ్య, అల్లాపూర్ యాదయ్య, గ్రామ యువకులు వెంకటయ్య, ప్రజలు వివిధ పార్టీల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ కమిటీలు రద్దు

● త్వరలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తాం
● పార్టీ కోసం కష్టపడిన వారికి కమిటీలో సముచిత స్థానంకలిపిస్తాం ● కీసర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీర వినోద్ కురుమ



కీసర మేజర్ న్యూస్ (మార్చి11): త్వరలోనే పార్టీ కోసం కష్టపడిన వారికి యూత్ కాంగ్రెస్ పదవులలో స్థానం కల్పిస్తామని కీసర మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర వినోద్ కురుమ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. కీసర మండలంలోని యూత్ కాంగ్రెస్ పాత కమిటీలన్ని రద్దు చేశామని త్వరలోనే నూతన కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. కింద స్థాయి నుంచి ఎవరు ఎక్కడ ఏం పని చేశారో అధ్యయనం చేసి వారికి తగిన పదవులు ఇస్తామని వెల్లడించారు. యూత్ నాయకులు, కార్యకర్తలు సాధికారత సాధిస్తే పార్టీ పునాదులు కూడా బలంగా ఉంటాయని తెలిపారు.

# మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

● మహిళల అభివృద్ధికి హాస్స్ సంస్థ అండ దండ
● సేంద్రియ వ్యవసాయం, పొదుపు, టాయిలెట్స్‌పై మహిళలకు అవగాహన ● ఫాదర్ మాదాని ఆంటోని



పూడుర్ మేజర్ న్యూస్ (మార్చ్ 11): మహిళల అభివృద్ధికి హాస్స్ స్వచ్ఛంద సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందని ఫాదర్ మాదాని ఆంటోనీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామలో హాస్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరిగి, పూడుర్ మండలాల వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గుప్తా తో కలిసి కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ మదాని ఆంటోనీ మాట్లాడుతూ.. హాస్స్



స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్లను పంపిణీ చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. పరిగి, పూడుర్ రెండు మండలాలలో 34 మంది మహిళలకు కుట్టు మిషన్లు 15 మందికి ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశామన్నారు. మహిళల స్వయం ఉపాధి సాధికతకు తమ సంస్థ ఎంతగానో ప్రోత్సాహంగా ఉందన్నారు. గత సంవత్సరంలో టాయిలెట్స్ నిర్మించి వాటి ప్రాధాన్యతను మహిళలకు వివరించారు. ప్రస్తుతం భూమి గాలి కాలుష్యం కారణంగా రైతులకు సరైన పంట దిగుబడి రావడం లేదన్నారు. రైతులకు సేంద్రియ వ్యవసాయంతో ఎంతో మేలు జరుగుతుందని వారికి చిరు విత్తనాలను ప్లాంట్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. హాస్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. హాస్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు పొదుపు సేవింగ్ జమ చేస్తున్నామన్నారు. హాస్స్ స్వచ్ఛంద సంస్థను మహిళలు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు ప్రభుదాస్, నరేందర్, యేసయ్య, భాగ్యమ్మ, హాస్స్ కో-ఆర్డినేటర్స్ భావన కల్పన శాంత, పూడూరు, పరిగి, మండలాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ బొంగులూరు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరసింహులు యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 11)ః శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ నిర్మాణ పనులను మంగళవారం గ్రంథాలయ చైర్మన్ బొంగులూరు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరసింహులు యాదవ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్వరలోనే గ్రంథాలయాన్ని అందు బాటులోకి తీసుకురావడంతో పా టు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో జిల్లాలో మరిన్ని గ్రంథాలయాలు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి రామ్ రెడ్డి, రాము సహా గ్రామస్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● 20 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11)ః ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులుఉపాధ్యాయులు తెలిపారు. 20 సంవత్సరాల కిందట 2003..04 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం మండల పరిధిలోని ఎంకతల జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుమాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో చిన్నతనములో ఉన్న తీపి జ్ఞాపకాలను ఇప్పటికి గుర్తుండి పోతాయని అన్నారు. నేను కూడా ఈ విద్యార్థులకు చదువు ఉంటే ఎక్కడికైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు అన్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు . చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి విద్యార్థినీలు ఉపాధ్యాయులు



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులు చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి ఉపన్యాసాలను అందరితో పంచుకున్నారు. సుమారు70 మంది విద్యార్థులు కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడి చెత్త అక్కడే...

● పట్టించుకోని పంచాయతి అధికారులు ● రోడ్ల పైన చెత్తతో ఇబ్బంది పడుతున్న తండా ప్రజలు



పెద్దేముల్ మండల మారేపల్లితండా పాఠశాల ముందు ఉన్న చెత్తను చూయిస్తున్న మాజీ సర్పంచ్ పాండు నాయక్

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 11): గ్రామ పంచాయతి ట్రాక్టర్ పాడుకావడం ... ఎక్కడి చెత్త అక్కడే దర్శన మివ్వడం ... పంచాయతి అధికారులు పట్టించుకోక పోవడంతో మారేపల్లి తండా వాసులు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో చెత్త ,మురుగు నీరు చేరడంతో అటు తండా వాసులు, ఇటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు నెల రోజులకు పైగా పంచాయతి ట్రాక్టర్ పాడుకావడంతో తండాల్లో ఎక్కడి చెత్త అక్కడనే దర్శన మిస్తుందని తండా వాసులు వాపోతున్నారు. అది చూడక పాఠశాల ముందు ఉన్న చెత్తను మాజీ సర్పంచ్ పాండునాయక్ శుభ్రం చేసి పక్కన ఉన్న ట్రాక్టర్‌లో వేయడం జరిగిందని తెలియచేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతిల్లో నిధులు లేక, పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు తప్పడం లేదని పంచాయతి అధికారులు అంటున్నారు. కనీసం పారిశుద్ధం శుభ్రత కైన ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజురు చేయాలని మారేపల్లి తండా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నా రు. కొన్ని సమయాల్లో వాటర్ మేన్, పారి శుద్ధ కార్మికులకు జీతాలు ఇవ్వని పరిస్థితి ఉందని పలు గ్రామాలల్లో



చెత్తను తొలగిస్తున్న పాండు నాయక్

పంచాయతి కార్యదర్శులు వాపోతున్నారు. ఈ విషయాన్ని మండల ఎంపీఓ రతన్‌సింగ్‌కు అడుగగ తప్పకుండా పరిసరాలను శుభ్రం చేయిస్తామని తెలియచేశారు. ముఖ్యంగా పాఠశాల పరిసరాల్లో ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని పలువురు తండా వాసులు కోరుతున్నారు.

## 18వ వార్డులో అభివృద్ధి పనుల్లో

# నాణ్యతకు ప్రాధాన్యం

● మాజీ కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్



పనులను పర్యవేక్షిస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీలత సురేష్ గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18వ వార్డులో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ ఓంనగర్ కాలనీ రాక్ చర్చ్ ముందు పద్మారావు గౌడ్ హోటల్ ముందు నుంచి ఎస్ఎం ఎన్‌క్లేవ్ గేటు వరకు సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హ్యాపీ హోం వెంచర్‌లో క్లబ్ హౌస్ స్థలం కబ్జా...

● దగ్గరుండి నిర్మాణాలను జేసీబీతో కూల్చివేయిస్తున్న లక్ష్మీ నారాయణ ● అంతా గోపాల్ రెడ్డి చూసుకుంటాడు : కబ్జాదారుడు లక్ష్మీ నారాయణ



బావిని పూడ్చివేస్తున్న దృశ్యం

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 11) : గత ఇరవై సంవత్సరాల క్రితం మండలంలోని సోమారం గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం హ్యాపీ హోం పేరుతో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయించారని ఆ సమయంలో ప్లాట్ల మధ్యలో సుమారు ఒక ఎకరం స్థలాన్ని నేచర్ క్లబ్ పేరుతో క్లబ్ హౌస్ ఏర్పాటు చేశారు. ఈ క్లబ్ వద్ద హంపీ థియేటర్ ఏర్పాటు చేసి అప్పట్లో అందంగా తీర్చిదిద్దారు. అంతే కాకుండా అక్కడ కస్టమర్ల కోసం కార్యాలయం, టీ స్టాల్ తదితర గదులతో అందమైన కట్టడాలు కూడా నిర్మించారు. లేఔట్ ప్లాన్ లో నేచర్ క్లబ్ ను చూపించారు. ఈ క్లబ్ వద్ద ప్రస్తుతం రెండు రోజులుగా హంపీ థియేటర్ ను లక్ష్మీ నారాయణ అనే వ్యక్తితో



సోమారం గ్రామ పంచాయతీ కార్యాలయం

పాటు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పూడ్చి వేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్లబ్ హౌస్ ఏర్పాటు చేసిన స్థలాన్ని గ్రామ పంచాయతీకి కానీ హెచ్ఎండిఏకు కానీ బదిలీ చేయకుండా వెంచర్ నిర్వాహకుల పేరుతోనే రిజిస్ట్రరై ఉంది. లే అవుట్ చేసిన సమయంలో ప్లాట్ల క్రయవిక్రయాలు చూసుకు న్న బాలకృష్ణారెడ్డి పేరుతో ఉన్న ఈ స్థలం ప్రస్తుతం గుట్టుచప్పుడు కాకుండా విక్రయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంతా గోపాల్ రెడ్డి చూసుకుంటాడు : కబ్జాదారుడు లక్ష్మీ నారాయణ**

ఇది మా జాగ మా జాగలో మేము ఏమైనా చేసుకుంటాం. అయినా మిమ్మల్ని మొత్తం మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి వాళ్ల బావ గోపాల్ రెడ్డి చూసుకుంటాడని భూ కబ్జాదారుడు నిర్మోహమాటంగానే చెప్పడం విశేషం.

## బిఆర్ఎస్ పార్టీ ప్రతి నాయకుడిని

# గుర్తు పెట్టుకుంటది...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 11):

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సి కవిత అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితి మణికొండ మున్సిపల్‌కి రావడంతో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో నాయకులతో కలిసి ల్యాంకోహిల్స్ విద్యుత్ శక్తి ఆఫీసు వద్ద కలిసి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం భారి సంఖ్యలో కార్యకర్తలతో కలిసి అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్‌నెంబర్ 13కు వెళ్లి చికిత్స తరువాత కొలుకుంటున్న సినియర్ నాయకులు గట్టు రాంచందర్ రావు ను నివాసంలో కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం బాగుందని కొనసాగించి ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, ఉపేందర్‌నాద్‌రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, కీర్తిలతాగౌడ్, విజయలక్ష్మీ, రాజేంద్రప్రసాద్, యాలల కిరణ్, షేక్‌ఆరిఫ్, కృష్ణరాజి, సుమనళిని, భానుచందర్, కందాడ ప్రవీణ్, బుద్దోలు బాబు, మహేందర్, కృపాకర్, బోడ్డు శ్రీధర్, శ్రీనివాసచారి, శేఖర్, శివ, యుసేన్, తిరుపతి, మోనిష్, ప్రశాంత్, రామాంజనేయులు, రామక్రిష్ణారెడ్డి, మధు చందన, బిందు, అనూష, అన్షు, సంధ్య, అన్నపూర్ణ, సాగర్, హరి, ప్రసాద్, రాధిక, జ్యోతి, ప్రియా తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా ఆరోగ్య శాఖ ఆకస్మిక తనిఖీలు

● నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు
● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఉమా గౌరి
● అనుకృష్ణ ఆసుపత్రి సీజ్ – డిఎం ఆసుపత్రికి నోటీసులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 11): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆసుపత్రులపై మంగళవారం రోజు వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరీ, మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డా. శోభ రాణి, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి డా. వినోద్ ఈ తనిఖీల్లో పాల్గొని అనేక అక్రమాలను గుర్తించారు. పలుచోట్ల తప్పనిసరి రిజిస్టర్‌లు నిర్వహించకపోవడం, ఆన్‌లైన్‌లో ఎంట్రీలు చేయకపోవడం, వైద్యుల సంతకం లేని నివేదికలు ఉండటం, అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నిబంధనలను పాటించకపోవడం వంటి ఉల్లంఘనలు వెలుగు చూశాయి. దీని ఫలితంగా అనుకృష్ణ ఆసుపత్రిని సీజ్ చేసి, డిఎం ఆసుపత్రికి నోటీసులు జారీ చేశారు.

**రోగుల ఆరోగ్య భద్రతకే ప్రాధాన్యం:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారిణి మాట్లాడుతూ, ఆసుపత్రులు నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు. రోగుల ఆరోగ్య భద్రత మా ప్రధాన లక్ష్యం. ప్రతి ఆసుపత్రి అనుమతిపత్రాలు, రిజిస్టర్‌లు సక్రమంగా నిర్వహించాలి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. ఉమా గౌరీ హెచ్చరించారు. ఈ తనిఖీల సందర్భంగా అనేక ఆసుపత్రుల్లో సిబ్బంది సరైన ప్రమాణాలను పాటించడం లేదని, వైద్య సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతర తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు.




ఆసుపత్రులను అకస్మిక తనిఖీ చేస్తున్న డిఎం అండ్ ఎచ్ఓ డా . ఉమా గౌరి

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి లోక కళ్యాణం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 11)ః హరినామ గోవిందస్మరణతో వెల్చల్ పులి లొంక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మార్మోగింది. మంగళవారం మండల పరిధిలోని వెల్చల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల లొ భాగంగా గ్రామంలో స్వామివారిని పల్లకిలో ఊరేగించి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి భాజా బజంత్రీల మధ్య బ్రాహ్మణులచే వేద మంత్రోచ్ఛరణతో హరినామ గోవిందా నామస్మరణతో ముత్యాల తలంబ్రాలతో స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రు లైనారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చెన్నకేశవులు (ఫైల్ ఫోటో)

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 11)ః రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల పరిధిలోని తీర్మలాపూర్ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన విరాల ప్రకారం...తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణయ్య తన స్వగ్రామం నుంచి కుల్కచర్లకు వస్తున్నాడు. అదే క్రమంలో కుస్మసముద్రం గ్రామానికి చెందిన దొంగల చెన్నకేశవులు (16) కుల్కచర్ల నుండి యూరియా బస్తాలు తీసుకొని తన స్వగ్రామమైన కుస్మసముద్రం బయలుదేరి వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కృష్ణయ్య తిర్మలాపూర్ సమీపంలో బైకులు ఢీకొనడంతో చెన్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంబడే 108కి సమాచారం అందించగా వెంటనే చేరుకున్న 108 సిబ్బంది పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్రంలోని ఇషా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## ఈ నెల 25న మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

- ముస్లిం సోదరులతో చర్చించిన పైలెట్



విందుపై చర్చిస్తున్న పైలెట్

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 11)ః తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఇందుకు సంబంధించి మంగళవారం నాడు తాండూరు టౌన్ లోని తన నివాసంలో రోహిత్ రెడ్డి ముస్లిం సోదరులు, బి ఆర్ ఎస్ పార్టీ నేతలతో కలిసి సమావేశం అయ్యారు. ఈ విందు ను క్లాసిక్ గార్డెన్ లో ఏర్పాటు చేయాలి అని నిర్ణహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సరి కూడా ఇఫ్తార్ విందును జోరుగా ఏర్పాటు చేయాలి అని నిర్ణయం చేశారు.

# ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

- గీతంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు
- ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ళ

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:
ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అబిప్రాయ పడ్డారు. హైద రాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు.

ప్రతి పౌరుడికీ మందులు సరమైనవిగా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ మాట్లాడుతూ,సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,విశ్వవ్యాప్తంగా దాదాపు 7,129 వ్యాధులు ఉండగా,అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నా రు. ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు ,పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశక్యతను ఆయన నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నండూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు. తొలుత, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడు రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ అశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి. ఈ సదస్సు శుక్రవారం వరకు కొనసాగనుంది. ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్ర రంగాలలో సహకారం, ఆవిష్కరణలు పెంపొందించే లక్ష్యంతో విభిన్న ప్రసంగాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## 15న రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చకుండా అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి. వెంకటేశం (ఏఐటీయూసీ), పి. శ్రీకాంత్ (సి.ఐ.టి.యు) ఎంఏ. సలీం, ఎం డి. నజీర్ (యు.టి.ఏ. డబ్ల్యూ.ఏ), నిరంజన్ (బి.ఆర్.టి.యు), వి. ప్రవీణ్ (టియుసిఐ), రామ్ రెడ్డి (ఐ.ఎఫ్.టి.యు) సిహెచ్. జంగయ్య, ఎస్. అశోక్, ఏం. శ్రీనివాస్, ఏం. కృష్ణ (ఏఐటీయూసీ) తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం మాట్లాడుతూ... 2014 నుండి ఆటో డ్రైవర్ల సమస్యలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించకుండా మోసం చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ సమస్యల పట్ల మోసపూరిత వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం గత కొంత కాలంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ చేస్తున్న ఆందోనళను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోకుండ దాటవేస్తుండడం అన్యాయమన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



నాగరాజు గుప్తాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 11)ః
పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి అని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు గుప్తా పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడు తూ... ప్రజలతో మమేకం కావడం ద్వారా సేవా దృక్పథాన్ని పెంపొందించు కోవచ్చని తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవలో ఎప్పుడూ ముందుండాలి. అలా చేసినప్పుడు పదవులు తమంతటవే వస్తాయని, ప్రజల విశ్వాసాన్ని కూడా పొందవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జగన్ గూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మురళి గౌడ్, అనిల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యుల

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 11)ః
శామీర్ పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హామీ ఇచ్చారు.మంగళవారం నూతనంగా ఎన్నికైన కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ఆలయ అభివృద్ధికి తగిన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, శామీర్ పేట సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, భూమిరెడ్డి, చాంద్ పాషా, వంగ వెంకట్ రెడ్డి, ఇతర ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని వ్యక్తి మృతి



చికిత్స పొందుతూ, మృతి చెందిన బూస బాలయ్య

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 11)ః రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తుర్కపల్లి గ్రామానికి చెందిన బూస బాలయ్య (60) చాయ్ తాగడానికి రాజీవ్ రహదారి దాటుతుండగా, హైదరాబాద్ నుండి సిద్దిపేట వైపు అతి వేగంగా వెళ్తున్న యాక్టివా బైక్ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానిక ఆర్విఎం హాస్పిటల్ కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. యాక్టివా నడుపుతున్న వ్యక్తికి కూడా తలకు గాయాలు కాగా, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సీఐ వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.